





మంగళవారం 2 జూన్ 2026 పేజీలు : 8

# ద్రవ్యోల్బణం పెరుగుతోంది

### సింగరేణి పెన్షనర్ల పెన్షన్ ఎందుకు పెరగడం లేదు.....?

### సింగరేణి రిటైర్డ్ కార్మికుల ప్రధాన ఆవేదన

ద్రవ్యోల్బణం పెరుగుతోంది... సింగరేణి పెన్షనర్ల పెన్షన్ ఎందుకు పెరగడం లేదని సింగరేణి రిటైర్డ్ కార్మికుల ప్రధాన ఆవేదన ఇదేనని విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు. శవ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలు, వైద్య ఖర్చులు, విద్యుత్ ఛార్జీలు, రవాణా వ్యయాలు నిరంతరం పెరుగుతున్నప్పటికీ, కోల్ మైన్స్ పెన్షన్ పొందుతున్న వేలాది మంది పదవీ విరమణ చేసిన కార్మికుల పెన్షన్ మాత్రం సంవత్సరాలుగా గణనీయంగా పెరగకపోవడం ఆందోళన కలిగిస్తోందని వారు తెలిపారు.

## అతివలకు ఆపదలో అండగా

# "ఆదిలాబాద్ షీ టీం"



మే నెలలో 64 ఫిర్యాదుల పరి ష్కారం -- మహిళల భద్రతకు నిరంతర కృషి

55 మంది ఆకతాయిలను రె డ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న షీ టీం

2 ఎఫ్ఐఆర్‌లు, 40 పెట్టి కేసులు నమోదు 4 బాల్య వివాహాలను అడ్డు కొని బాలికల భవిష్యత్తుకు భరోసా

42 అవగాహన కార్యక్రమాలు, 46 గ్రామాల సందర్శన, 64 కౌ న్సిలింగ్‌లతో సేవలు

మహిళలు, బాలికలు నిర్భయంగా షీ టీంను సంప్రదించాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

### ఏ గూడెంలో గుడిసె లేకుండా పక్కా ఇల్లు నిర్మిస్తాం...

### ఇందిరమ్మ ఇల్లు పొందిన ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పూర్తి చేయాలి

### రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

# అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక






**సారంగాపూర్, జూన్ 01,ప్రజా జ్యోతి** ఐ. ఎఫ్. ఎస్. జిల్లా అటవీ శాఖ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే నిర్మల్ అధ్యక్షతన "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" అటవీ శాఖ ఆధ్వర్యంలో గండి రామన్న అర్బన్ పార్క్, చించోలి బిలో ప్రారంభించరు. జూన్ ఒకటవ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్మల్ జిల్లాలోని అన్ని అటవీ రేంజ్ పరిధిలో బైక్ ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు, బర్డ్ వాచింగ్, విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీల నిర్వహణ, వన దర్శిని, ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు, కళాజాత కార్యక్రమాలు, బైక్ ర్యాలీ, ప్లాస్టిక్ నివారణ అవగాహన కార్యక్రమాలు అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అర్జుమన్ అలీ, జిల్లా గ్రంథాలయ చైర్మన్, అప్పల గణేష్ చక్రవర్తి వైస్ చైర్మన్ నిర్మల్ మున్సిపాలిటీ,నిర్మల్ మార్కెట్ చేర్మెన్ భీమ రెడ్డి, సారంగాపూర్ మార్కెట్ చేర్మెన్ అబ్దుల్ హాది, షిండే ఆనంద్ రావు పటేల్,చైర్మన్ మార్కెట్ కమిటీ బైంసా, కళ్యాణ్, చైర్మన్ మార్కెట్ కమిటీ కుబీర్, శ్రీమతి షేక్ ఆదం నాగిని భాను అటవీ మండలాధికారి నిర్మల్, కే శివకుమార్ అటవీ మండలాధికారి ఖానాపూర్, అటవీనిఘా విభాగం బాసర సర్కిల్ ఇమ్రాన్ ఉల్లా, షేక్ ఇర్ఫాన్, జాకీర్ అహ్మద్, రాజు, సాదం అరవింద్, అర్జున్, నరేష్, ముత్యం, నరేందర్ కౌన్సిలర్లు, రామకృష్ణారావు ఎఫ్ఆర్ఓ నిర్మల్, రాథోడ్ రమేష్, శ్రీనివాసరావు, కిరణ్ కుమార్, కల్పనా దేవి, శ్రీనివాస్ రెడ్డి, గీతారాణి, వాణి అటవీ క్షేత్ర అధికారులు, నజీర్ ఖాన్, రాజశేఖర్ డిప్యూటీఆర్ఓలు,జిల్లా అటవీ సిబ్బంది, విద్యార్థులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. తదుపరి మొక్కలు నాటడం, ఫోటో స్టాల్ ఎగ్జిబిషన్, అటవీ శాఖ ప్రగతి నివేదిక సమర్పించనైనది.

# ఘనంగా ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం

**మామడ జూన్ 2 ( ప్రజా జ్యోతి)**తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్లు' పథకంలో భాగంగా మొదటి విడతలో పూర్తయిన లక్ష ఇళ్లకు సామూహిక గృహప్రవేశాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. సొంతిల్లు లేని నిరుపేదలకు గుడిసెలు, అద్దె ఇళ్ల నుంచి విముక్తి కల్పించి గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది.మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు పాటిల్ పుష్పా అర్జున్ వారు ఇల్లు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మీ రాజా రెడ్డి కొబ్బరి కాయ కొట్టి నూతన గృహప్రవేశం చేశారు. అనంతరం లబ్దిదారులు పుష్ప అర్జున్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు.



ఈ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా ఆత్మ కమిటీ డైరెక్టర్ రెడ్డి నర్సా రెడ్డి, వి టి డి సి చైర్మన్ కోరిపెల్లి సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్, సల్కాం శేఖర్, శ్రీను, వార్డు మెంబర్లు రాజు,వినోద్, మెట్టు లావణ్య గ్రామ పంచాయతీ సెక్రటరీ షేర రాజేశ్వర్ రెడ్డి, మరియు వి డి సి సభ్యులు పాల్గొన్నారు.

# విటిడిసి చైర్మన్ గా కోరిపెల్లి సుధాకర్ రెడ్డి

**మామడ జూన్ 2 ( ప్రజా జ్యోతి)** మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో నూతన వి టి డి సి చైర్మన్ గా కొరిపెల్లి సుధాకర్ రెడ్డి ని ఎన్నుకున్నారు. క్యాషియర్ గా పొట్టేలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా చిలివేరి రాజన్న, ఉప అధ్యక్షులుగా మణుగూరు గంగాధర్ సహాయక కార్యదర్శిగా గడ్డం కళ్యాణ్ ను నూతన కార్యవర్గంగా సోమవారం ఎన్నుకోవడం జరిగింది. అనంతరం శివాలయంలో పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు. గతంలో వీడీసీ చైర్మన్ గా కురుపులు సుధాకర్ రెడ్డి గ్రామ ప్రజలకు మంచి సేవలు అందించి, ప్రస్తుతం గ్రామ పాలకవర్గంలో కొనసాగుతూ, తన వంతుగా గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో వి టి డి సి కమిటీ బాధ్యతలు చేపట్టారు. గ్రామ నాయకులు నూతన కమిటీ మెంబర్లు,విడిసి సభ్యులు యువకులు నూతన వీటీడీసీ చైర్మన్ సుధాకర్ రెడ్డిని అభినందించారు




## రూ. 30 లక్షలతో గుండి వాగు రహదారిపై కల్వర్టు నిర్మాణాని కి భూమిపూజ చేసినఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఇచ్చోడ, జూన్ 1, (ప్రజా జ్యోతి)** ఇచ్చొడ మండలంలోని గుండి వాగు గ్రామ రహదారిపై రూ. 30 లక్షలతో కల్వర్టు నిర్మాణా నికి సోమవారం బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ భూమి పూ జ చేశారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కి గుండి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ త్వర లోనే ఈ కల్వర్టుతో పాటు ఇం కో కల్వర్టు కూడా నిర్మిస్తామ న్నారు. కచ్చితంగా గుండి వా గు గ్రామానికి అన్ని సౌకర్యా లు కల్పిస్తామన్నారు. ఈ కా ర్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రీ తంరెడ్డి, మండల కన్వీనర్ కృ ష్ణారెడ్డి, సర్పంచ్ గణపత్, ఇ చ్చొడ ఉప సర్పంచ్ శిరీష్ రె డ్డి, మహేందర్ రెడ్డి, పాండు, రషీద్, సుభాష్, రమేష్ తది తరులు పాల్గొన్నారు.

## రూ. 30 లక్షలతో సిరిచేల్మ మ ల్లి కార్జున స్వామి ఆలయం వద్ద సిడి వర్కులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఆలయంలో ప్రత్యేక పూజలు

తీరనున్న భక్తుల ప్రధాన దారి కష్టాలు





**ఇచ్చోడ, జూన్ 1( ప్రజా జ్యోతి)** ఇచ్చొడ మండలంలో ప్రసిద్ధి గాంచిన పురాతన పుణ్యక్షేత్రం సిరిచేల్మ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రధాన రహదారి పై కల్వర్టు నిర్మాణానికి రూ. 30 లక్షలతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సోమవారం శంకుస్థాపన చేశారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు సక్రమంగా జరగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధిగాంచిన సిరి చేల్మ మల్లికార్జున ఆలయాన్ని అన్ని రకాలుగా అభి వృద్ధి చేస్తామని, త్వరలోనే ఆలయ అభివృద్ధి కొరకు రూ. 2 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, వీలైనంత త్వరగా మంజూరు చేయిస్తానని అన్నారు. భారీగా తరలివచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రధాన రహదారిపై కల్వర్టు నిర్మిస్తు న్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, మండల కన్వీనర్ కృష్ణ రె డ్డి, ఇచ్చొడ ఉప సర్పంచ్ శిరీ ష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పాం డు, గాడిగే సుభాష్, మల్లేష్, రషీద్, నజీర్, నర్వాడే రమేష్, కరీం, సురేందర్ గౌడ్, విజేంద ర్, శ్రీకాంత్, అలీం,బాపురావు, సూర్యకాంత్, నరేష్, సచిన్, రాంచందర్, పొచ్చన్న మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనస్థాపంతో యువకుడి బలవన్మరణం

బుద్దికొండ గ్రామంలో తీరని విషాదం

**నేరడిగొండ, జూన్ 01( ప్రజాజ్యోతి):** జీవితంలో స్థిరపడలేదనే మనస్తాపంతో ఓ 18 ఏళ్ల యువకుడు చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన నేరడిగొండ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి..మండలంలోని బుద్దికొండ గ్రామానికి చెందిన కత్తి లక్ష్మణ్ కుమారుడు కత్తి పవన్ (18)నిర్మల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తూ చదువుకుంటున్నాడు. తనతో పాటు ఉన్నవారంతా లైఫ్‌లో సెటిల్ అయ్యారని, తాను మాత్రం ఇంకా సరైన ఉపాధి లేకుండా మిగిలిపోయానని గత కొన్ని రోజులుగా పవన్ తీవ్ర తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు.ఆదివారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో "బయటకు వెళ్లి వస్తాను" అని ఇంట్లో చెప్పి, తన మోటార్ సైకిల్ (నెం. ఏపీ-25 ఏ ఎం 8580) పై పవన్ నేరడిగొండకు వెళ్లాడు. రాత్రి 7 గంటల సమయంలో తండ్రి లక్ష్మణ్ ఫోన్ చేయగా, "ఇప్పుడే వస్తాను" అని చెప్పిన పవన్, ఆ తర్వాత ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు



రాత్రంతా వెతికినా ఆచూకీ లభించలేదు. సోమవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో గ్రామ శివారులో పవన్ ఒక చెట్టుకు నైలాన్ తాడుతో ఉరివేసుకుని శవమై కనిపించాడు. నిరుద్యోగం, జీవితంపై విరక్తితోనే తన కుమారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని, ఎవరిపైనా అనుమానాలు లేవని తండ్రి లక్ష్మణ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పవన్ మృతితో బుద్దికొండ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# జెడ్పీ సీఈవోగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 1 ,( ప్రజాజ్యోతి).** జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సోమవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి సీఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు పలువురు కార్యాలయ ఉద్యోగులు శాలువాలతో సన్మానించి, పూల మొక్కలను అందించి శుభాకాంక్షలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ డి. శంకర్, సూపరింటెండెంట్ ఆర్. పోశెట్టి, సీనియర్ అసిస్టెంట్ షాహిద్ అహ్మద్, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలును తక్షణమే పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 1 ,( ప్రజాజ్యోతి ).** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ భైంసా మండలం వానల్‌పాడ్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని పరిస్థితులను పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన మొత్తం ధాన్యం, ఇప్పటివరకు జరిగిన కొనుగోళ్లు, ఇంకా పూర్తిచేయాల్సిన కొనుగోలు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. స్థానిక రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు.అనంతరం గ్రామంలోని రైస్



మిల్లును కలెక్టర్ తనిఖీ చేశారు. అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించి, మిల్లు సామర్థ్యం, గోదాములో నిల్వ ఉన్న ధాన్యం, అందుబాటులో ఉన్న స్థలం, హమాలీల లభ్యత తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని వరి ధాన్యం విస్తీర్ణం, దిగుబడి, ఇప్పటివరకు జరిగిన కొనుగోళ్ల వివరాలను సమీక్షించారు. మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చలో కాగజ్ నగర్ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**సొనాల, జూన్ 1 ( ప్రజాజ్యోతి ):** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చేస్తున్న సందర్భంగా, కాగజ్ నగర్ కు విచ్చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి సభకు, సొనాల మండల కేంద్రం నుండి, కన్వీనర్ గాజుల పోతన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సి యం సభకు బయలుదేరడం జరిగింది. డి సి సి అధ్యక్షులు నరేష్ జాదవ్ ను సభాస్థలి వద్ద మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొనాల మండల కన్వీనర్ గాజుల పోతన్న మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కసిరే పోతన్న మాజీ సర్పంచ్ రాందాస్, బాలాజీ పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 1 ,( ప్రజాజ్యోతి ).** ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డి ఆర్ ఓ రాథోడ్ రమేష్, ఎస్ డి సి జల కుమారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రావిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 1 ,( ప్రజాజ్యోతి ).**రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ ప్రాంగణంలో మంగళవారం జరగనున్న రాష్ట్రావిర్భావ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధాన వేదిక, కుర్చీలు, సౌండ్ సిస్టమ్, షామియానా, జెండా ఆవిష్కరణ స్థలం, స్టాల్స్ ఏర్పాటు తదితర ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. మిగిలి ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, అధికారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిశోర్ కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే (జూన్ 2న) ఆదిలాబాద్ ఆదివాసిల 'చలో ప్రజా భవ న్'

### కొమురం భీమ్ కాలనీ ఆది వాసీల చారిత్రాత్మక పోరాటం

### ఇరువై ఏళ్ల నిరీక్షణకు ముగింపు పలకాలి

### తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్




**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 1 (ప్రజా జ్యోతి)**గత ఇరువై సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల పట్టాల కోసం, కరెంటు, కనీస మౌలిక సదుపా యాల కోసం నిరంతరాయంగా పోరాటం చేస్తున్న ఆదిలా బాద్ పట్టణ శివారులోని కొ మురం భీమ్ కాలనీ ఆదివాసి గిరిజనుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నేడు (జూన్ 2న) హైదరాబాద్‌లోని ప్రజా భవన్ ను ముందర ధర్నా చేయను న్నట్లు ఆదివాసి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. దశాబ్దాలుగా సాగుతున్న తమ భూపోరాటంలో భాగంగా, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేం దుకు ఈ చారిత్రాత్మక 'చలో ప్రజా భవన్' కార్యక్రమాన్ని త లపెట్టినట్లు ఆయన స్పష్టం చే శారు.గత రెండు దశాబ్దాలుగా ఈ ప్రాంత ఆదివాసి మహిళ లు, వృద్ధులు, యువకులు గు డిసెల పట్టాల కోసం చేయని పోరాటం లేదని, రియల్ మాఫియా కుట్రలను, రాజకీయ నాయకుల అడ్డంకులను ఎదుర్కొంటూ తమ అస్తిత్వం కోసం వారు నిలబడ్డారని అన్నారు. గతంలో ఆదిలాబాద్ నుండి హైదరాబాద్ వరకు వందలాది కిలోమీటర్ల మేర మహిళలు నిర్వహించిన చారిత్రాత్మక పాదయాత్ర, కలెక్టరేట్ ముట్టడి, కాగడాల ర్యాలీలు, ధర్నాలు రాస్తారోకోలు, ఆదివాసీల వీరవనితల పోరాట స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రాణం పో యినా పోరాటం ఆగదని, త మకు ఇళ్ల పట్టాలు ఇచ్చేంత వరకు సమరమేనని గిరిజన మహిళలు భీష్మించుకొని కూ ర్చున్నారు. ఇటీవల రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కొమురం భీమ్ కాలనీని స్వయంగా సందర్శించి, ఇక్కడి ఆదివాసీల దుర్భర పరిస్థితులను కళ్లారా చూసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశా రు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏ ళ్లు దాటినా, అంబేద్కర్ వార సులైన ఈ పేద ఆదివాసీలకు ఇళ్ల పట్టాలు, తాగునీరు, కరెంటు సౌకర్యం కల్పించకపోవడం అత్యంత శోచనీయమని ఆయన పేర్కొన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్కల కాళ్లు మొక్కైనా సరే ఈ కొమురం భీమ్ కాలనీ ఆదివాసీల సమస్యను పరిష్కరి స్తానని, వారికి న్యాయం చేకూ రుస్తానని యస్. టి ఎస్సి క మిషన్ చైర్మన్ ఈ సందర్భంగా హామీ ఇచ్చిన విషయాన్ని తుడుం దెబ్బ గుర్తు చేసింది.

**కొమురం భీమ్ కాలనీ ఆది వాసీల ముఖ్య డిమాండ్లు**

కొమురం భీమ్ కాలనీలో నివసిస్తున్న వందలాది ఆదివాసి పేద కుటుంబాలకు తక్షణమే ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ (పట్టాలు) మంజూరు చేయా లని, దశాబ్దాలుగా కాలయా పన చేయడం ఆపి, ప్రభుత్వం చొరవ తీసుకుని పట్టాలు అందించాలని, కాలనీలో చీకట్లను తొలగించి తక్షణమే విద్యుత్ సౌకర్యం, సురక్షితమైన తాగు నీటి వసతి కల్పించాలని, ఆదివాసీల భూములను లాక్కో వాలని చూస్తున్న రియల్ మాఫియా, దళారుల కుట్రలపై కఠిన చర్యలు తీసుకోవాలని,ధనవంతులకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయమా? అని ప్రశ్నిస్తూ, అనేక సాకులు చూపిస్తూ పేదల హక్కులను కాలరాయడం సరికాదని గో డం గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడవి బిడ్డ లుగా, అణగారిన వర్గాలుగా తాము స్వయం శ్రమతో బోరు బావులు తవ్వుకున్నా కరెంటు లేక చీకట్లోనే మగ్గి పోతున్నా మని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో, ప్రభుత్వ నిర్ల క్ష్య వైఖరికి నిరసనగా జూన్ 2 న నిర్వహించబోయే 'చలో ప్ర జా భవన్'కార్యక్రమానికి కొ మురం భీమ్ కాలనీ వాసులు, ఆదివాసి సంఘాలు, మహిళ లు, ప్రజా స్వామ్య వాదులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజ యవంతం చేయాలని, హ క్కులు సాధించే వరకు వెనక డుగు వేసేది లేదని ఈ పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరించారు.

## పుష్కరాలకు సంబంధించి నిర్మాణ, మరమ్మత్తుల పనులు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 1 ,( ప్రజాజ్యోతి )** రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి, అవసరమైన నిర్మాణ పనులు, మరమ్మత్తుల పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గోదావరి పుష్కరాల కు సంబంధించి వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే నిర్మాణ పనులపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పుష్కర ఘాట్లు, రహదారులు, త్రాగునీటి ట్యాంకులు, లైటింగ్ కొరకు అవసరమైన నిర్మాణాలు, మరమ్మతుల పనులు చేపట్టాలని పేర్కొన్నారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలని తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా నిర్మాణాలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, ఈఈ ఆర్డబ్ల్యుఎస్ సందీప్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ గా దేశ సేవకు ఎంపికైన యువకుడికి ఘన సన్మానం



**సోనాల, జూన్ 01 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండల కేంద్రానికి చెందిన కొండమడుగు శంకర్, సుగుణల కుమారుడు కొండమ డుగు శ్రీకాంత్ భారత సైన్యంలో అగ్ని వీర్ గా దేశసేవ చేసేందు కు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ను మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమృత రావు పాటిల్ మరియు తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షుడు రామాయి సదానందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు శ్రీకాంత్ అభినందించారు.

## పోక్సో చట్టం పై తల్లి తండ్రులకు అవగాహన కల్పించాలి

ఎస్సై రవీందర్



**దిలావర్ పూర్ , జూన్ 1,( ప్రజాజ్యోతి).**ప్రపంచ బాలల పరిరక్షణ దినోత్సవం సదర్భంగా ఈ రోజు పిల్లల హక్కుల పరిరక్షణ పై అవగాహన కల్పించారు. పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమని, తల్లి తండ్రులతో సహా సంబంధితుల పై కేసులు పెడతామన్నారు పోక్సో చట్టం పై పేరెంట్స్ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.సెల్ ఫోన్లకు పిల్లలు బానిస కాకుండా పర్యవేక్షిచాలన్నరు పిల్లల సంక్షేమం, బాలల హక్కుల పరిరక్షణ మరియు పిల్లలపై జరుగుతున్న హింస ను అరికట్టడం వంటి అంశాలపై పై అవగాహన కల్పించారు

## ఉద్యోగ దరఖాస్తుల ఆహ్వానం

నిర్మల్ జిల్లాలోని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్. ఎ) యూనిట్ -1, నిర్మల్ ఆఫీస్ నందు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు భర్తీ చేయుటకు ఈ ప్రకటన ద్వారా అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నాయి.ఉద్యోగ వివరాలు మరియు అట్టి అట్టి ఉద్యోగమునకు అర్హతలు ఈ క్రింద వివరించబడినవి.

ఆఫీస్ యొక్క పేరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్. ఎ) యూనిట్ -1, నిర్మల్, పోస్టు యొక్క పేరు ఆఫీస్ సభర్డినేట్ (02) పోస్టులు ఉన్నాయి. కావాల్సిన అర్హతలు 7 వ తరగతి నుండి 10వ తరగతి మధ్య ఏదైనా పరీక్షల్లో పాస్ ఉండాలి లేదా దానికి సమానమైన పరీక్షల్లో పాస్ అయినా వారు ఉండాలి. మరియు లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలి.

నోట్ : కేవలం నిర్మల్ నిర్మల్ జిల్లా కి చెందిన అభ్యర్థులు మాత్రమే.

కావున అర్హత కలిగిన నిర్మల్ జిల్లా అభ్యర్థులు తమ సర్టిఫికెట్ జిరాక్స్ సెట్ తో పాటు ఒక పాసుపోర్టు సైజు ఫోటోని తేదీ 02.06.2026 ఉదయం 10 గంటల నుండి 04.06.2026 సాయంత్రం 5 గంటల వరకు వ్యక్తిగతంగా విచ్చేసి దరఖాస్తు చేసుకోగలరు.

గమనిక: ఇట్టి ఉద్యోగ ప్రకటనలో సవరణలు లేదా రద్దు పర్చుటకై ప్రెసిడెంట్, శ్రీ సాయి యూత్ అసోసియేషన్ గారికి సంపూర్ణ అధికారం కలదు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసి న చిరునామా: శ్రీ సాయి యూత్ అసోసియేషన్ బ్రాంచ్ ఆఫీస్ : బి. అనిల్, పంజేష్ గల్లీ నిర్మల్, జిల్లా: నిర్మల్, ఫోన్: 7075750751

## పి ఆర్ టి యు భవనంలో ఏ సి హాల్ ప్రారంభోత్సవం

**ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం**

**పి ఆర్ సి వెంటనే ప్రకటించాలి**

**ముఖ్య అతిథి గా ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి**



**ఆదిలాబాద్ టౌన్, జూన్ 1( ప్రజా జ్యోతి )**ఆదిలాబాద్ పట్టణంలోని పి ఆర్ టి యు భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోమవారం ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మొదటగా పి ఆర్ టి యు భవనం పైన నిర్మించిన ఏ సి హాల్ను ప్రారంభించారు. అయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో పొందుపరిచిన విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే పి ఆర్సి ప్రకటిస్తామని ఎన్నికలలో తెలియజేయడం జరిగిందని, ఎన్నికలలో గెలుపొంది మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు పి ఆర్ సి ప్రకటన చేయకపోవడం శోచనీయం అని అన్నారు. రేపు తేదీ జూన్ 2 న పి ఆర్ సి ప్రకటించాలని డిమాండ్ చేసారు. ఒకవేళ ప్రభుత్వం ప్రకటించకపోతే రాబోయే కాలంలో ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేసారు. మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి జిల్లా స్థాయి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థుల ను సత్కరించి సంఘ సభ్యులతో అభినందనలు తెలియజేసారు. వారిని ముందుకు నడిపించిన ఉపాధ్యాయులకు కూడా అభినందనలు తెలియజేసారు. ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహస్వామి, జిల్లా గౌరవ అధ్యక్షులు గోవర్ధన్, వివిధ మండలాల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ,రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు, ప్రాథమిక సభ్యులు, ఉపాధ్యాయులు మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన నాళం శ్రీనివాస్



**(ప్రజాజ్యోతి) జూన్ 01 కుంటాల** కుంటాల మండల కేంద్రమైన ఓలా గ్రామంలో వడ్ల కొనుగోలు కేద్రంన్ని సోమవారం రోజున నాయకులు నాలాం శ్రీనివాస్ పరిశీలించారు ప్రభుత్వం ప్రకటించిన గడువులోపు ప్రతి ఒక్క రైతు వడ్లను పూర్తి చేయాలని అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండా, రనున్న వారం రోజుల్లో వర్షలు కురిసే అవకాశం ఉన్నందున్న రైతులు తము అరుంగలలు కష్ట పడి పండించిన పంట నీటి పలవ్వ కుండ అధికారులు పంటకొనుగోలు ప్రక్రియ వేగవంతంగా చేపట్టి ప్రతి రైతు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు మరియు రైతులతో ముచ్చటించి త్వరగా లారీలు వచ్చేటట్టు చూస్తానని త్వరగా వడ్లు పూర్తిగా సెంటర్ నుండి వెళ్లేటట్టు పై అధికారులతో మాట్లాడతానని రైతులకు భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్ట రవి, వీడీసీ చైర్మన్ నర్సింలు, గోనె వెంకటేష్, లోలం రామానంద్,దేవదాస్,మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

## కైలాస్ టెక్డి కి పోటెత్తిన భక్తులు



**బోథ్,జూన్ 1 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న దక్షిణ కైలాస శిఖరంగా పేరుగాంచిన కైలాస్ టేక్డి నర్మదీశ్వర ఆలయాన్ని సోమవారం అధికమాసం సందర్భం గా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పరమశివునికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.

## గుట్ట పక్క తండా లో సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు



**సోనాల, జూన్ 01 (ప్రజాజ్యోతి):** సోనాల మండలంలోని గుట్ట పక్క తాండ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణ పథకంలో భాగంగా సామూహిక గృహప్రవేశాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల ఎంపీడీవో మహేందర్ పాల్గొని లబ్ధిదారులైన చౌహాన్ అశ్విని మరియు తగిరే మీనాక్షి లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుట్ట పక్క తండా సర్పంచ్ బల్వీర్ సింగ్, హౌసింగ్ ఏఈ మధు, ఏపీఓ శ్యామ్, ఈ సి శంకర్, పంచాయతీ సెక్రెటరీ అనిల్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అడవుల పరిరక్షణ అందరి బాధ్యత

**-న్యాయవాది పంద్రం శంకర్**



**బోథ్, జూన్,1 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలం లోని పట్నాపూర్ గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా న్యాయవాది పంద్రం శంకర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ప్లాస్టిక్ నివారణ కు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. అలాగే అటవీహక్కుల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎఫ్ఎస్ఓ నాగోరావ్ మాట్లాడుతూ అడవిలో దొరికే ఇప్పపువ్వు తునికాకు సేకరిస్తూనే అటవి సంపదను పరిరక్షణ చేయాలనీ గ్రామస్తులకు సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పంద్రం సుగుణ ఎఫ్ ఎస్ ఓ వసంత్, బిట్ ఆఫిసర్స్ అనిల్ ,రాజేష్, రాజేశ్వరి, నాగోరావ్, సెక్రటరీ మిథున్ సర్మేడి ఆడేం భీంరావ్ మాజీ సర్పంచ్ గోపాల్ మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్యే ను కలిసిన బాసర మాజీ సర్పంచ్ సతీశ్వర్ రావ్.



**బాసర జూన్ 1 (ప్రజా జ్యోతి)**ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందించిన బాసర మాజీ సర్పంచ్ సతీశ్వర్ రావు, కిష్ట గౌడ్....బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శనం కోసం త్వరలో బాసరకు రావాలని కోరిన సతీశ్వర్ రావు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే బాసరకు వస్తానని హామీ ఇవ్వడంతో సంతోషం వ్యక్తం చేశారు.....

## అగ్ని వీరులకు సన్మానం



**బోథ్,జూన్,1 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రం లోని పోచ మ్మ గల్లికి చెందిన సిందేకర్.అమూల్.కొండ నాగుల. అక్షయ్. అగ్ని వీర్ సైన్యంలో కొలువు సాధించారు. దీంతో మిత్ర యూత్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం మిత్ర యూత్ సభ్యులు మాట్లాడుతూ కష్టపడి ఇప్పుడు సాధించడం కాలనీవాసులకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిత్ర యూత్ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఆదివాసిల అక్రమ అరెస్టు లను తీవ్రంగా ఖండిస్తున్నాం

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 1 (ప్రజా జ్యోతి)** తమ సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ ఆది లాబాద్ పట్టణ సమీపంలోని కొమరం భీం కాలనీ ఆదివాసి గిరిజనులు నిర్వహించ తల పెట్టిన చలో ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమం సందర్భంగా పోలీసులు ఆకాలనీ వాసులను ముందస్తుగా అరెస్టు చేయ డం అప్రజాస్వామికం అని ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నా మని ఎమ్మార్పీఎస్ జిల్లా అ ధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా కేంద్రంలో కొమరం భీం కాలనీలో నివాసముంటున్న అమాయకమైనటువంటి ఆదివాసీలను అరెస్ట్ చేయడాన్ని ఎమ్మార్పీఎస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. 70 ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో గూడు కోసం గుడిసెలు వేసు కున్న వారి గోడును పట్టించు కొని పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ శాంతియుతంగా, ప్రజాస్వా మ్య పద్ధతిలో తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ చలో ప్రజా భవన్ పిలుపునిచ్చిన నేపథ్యం లో ఈ అక్రమ అరెస్టులతో వారి ఆత్మ స్థైర్యం దెబ్బ తీయలేరని, ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణ మే వందలాది కుటుంబాలు ప్రభుత్వ భూమిలో నివాసం ఏర్పరచుకున్నం దుకు వారికి తక్షణమే పట్టాలు పంపిణీ చేసి అన్ని రకాల మౌలిక వ సతులు కల్పించి ఆదివాసు లను మానవత దృక్పథాన్ని చాటాలని ఎమ్మార్పీ ఎస్ పక్షాన విజ్ఞప్తి చేశారు. వారి న్యాయ మైన పోరాటానికి ఎమ్మా ర్పీఎస్ సంపూర్ణ మద్దతుగా ఉంటూ అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**ఆదివాసీ నాయకుల అరెస్టు అమానుషం**

ఆదిలాబాద్ పట్టణ పరిధిలో ని 170 ప్రభుత్వ భూమిలో అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఆదివాసీ ప్రజలకు పట్టాలు అందించాలని డిమాండ్ తో నేడు “ప్రగతి భవన్ ముట్టడి” కార్యక్రమం సందర్భంగా సోమవారం వారిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం వల్ల సిపిఐ మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ నాయకులు తీవ్రంగా ఖండించారు. అమాయక ఆదివాసీ ప్రజల పైన పో లీసుల దౌర్జన్యం రేవంత్ సర్కార్ పిరికి పంద చర్యగా భా విస్తున్నాం అన్నారు. పోలీస్ కస్టడీలో ఉన్నా ఆదివాసీ నాయకులను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ**

**ముందస్తు అనుమతులు లేకుండా ప్రజా బహిరంగ కార్య క్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం**

**ఈనెల 30 తారీఖు వరకు నిబంధనలు వర్తిస్తాయి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 1 (ప్రజా జ్యోతి)** శాంతి భద్రతల పరిరక్షణ దృ ష్ట్యా, జిల్లాలో ఎలాంటి అసాం ఘిక కార్యక్రమాలు, అవాంఛ నీయ సంఘటనలు చోటు చే సుకోకుండా, ముందస్తు జాగ్ర త్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి జూన్ ఒకటి నుండి 30 వరకు జిల్లా వ్యా ప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమ లులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థాని క పోలీసు ముఖ్య కార్యాల యం నుండి ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించా రు. ఈ సందర్భంగా జిల్లా ఎ స్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ – 1861 అమల్లో ఉన్నం దున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగుడి ఉండే విధంగా కార్య క్రమాలు నిర్వహించ రాదని, సన్నాహాలు చేయరాదని తెలి పారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థా లు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజ సమావేశాలు, జనసమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీక ర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపా రు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరా లు నిషేధించ బడ్డాయని సూ చించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉ న్న నిబంధనలను తప్పని సరి గా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్ర మాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసు కొని అనుమతులను పొం దాలని సూచించారు. నిబం ధనలను అతిక్రమించి ఉల్లం ఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## ఇందిరమ్మఇండ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన

**ఏం పీ డి వో అరుణ రాణి**



**దిలావర్ పూర్ ,జూన్ 1 ,( ప్రజాజ్యోతి ).**దిలావర్ పూర్ మండలంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణ పథకంలో భాగంగా సామూహిక గృహప్రవేశాలు అత్యంత వైభ వంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల ఎంపీడీవో అరుణ రాణి పాల్గొని లబ్ధిదారులైన వారందికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనీల్ పంచాయతీ సెక్రెటరీ మహేందర్, హౌసింగ్ ఏ ఇ, కారోబరు లు , వార్డు మెంబర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను త్వరిత గతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,, జూన్ 1 (ప్రజా జ్యోతి)** జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో నమోదయ్యే ప్రజా ఫిర్యాదు లను నిర్దిష్ట గడువులోగా పరి ష్కరించడం అధికారుల ప్రా ధాన్య కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. సోమవారం కలె క్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి న ప్రజల అర్జీలను కలెక్టర్ స్వ యంగా స్వీకరించారు. ఇంది రమ్మ ఇళ్ల మంజూరు, సామా జిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 85 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. వీటిపై తక్షణ చర్యలు తీసుకుని, సమస్యల పరిష్కా రానికి సంబంధిత శాఖల అధి కారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, ప్రజావాణి ద్వారా అందే ప్రతి ఫిర్యాదును 30 రోజుల్లోపు పరిష్కరించాలని స్పష్టం చేశారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేప ట్టి, సమస్యలపై తీసుకున్న చర్యల నివేదికలను సమయానికి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. పదేపదే ఒకే సమస్యపై ఫిర్యాదులు రావడం నివారించేందుకు శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని, అప్పీల్ కేసులను రెండు నుంచి మూడు రోజుల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్ల క్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు.అనంతరం బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం నిర్వహించారు.ఈ ప్రజా వాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, డీఆర్ఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

# అతిసార రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## జూన్ 1 నుంచి స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ప్రారంభం

## డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. అనిత ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్-జింక్ డిపోలు ఏర్పాటు

## గిరిజన, స్లమ్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్య సిబ్బందికి ఆదేశం

**మంచిర్యాల, 1, జూన్ (ప్రజాజ్యోతి):**మంచిర్యాల జిల్లాలో ఐదేళ్లలోపు చిన్నారులను అతిసార (డయేరియా) వ్యాధి బారిన పడకుండా కాపాడడంతో పాటు చిన్నారుల మరణాలను సున్నాకు చేర్చే లక్ష్యంతో జూన్ 1 నుంచి “స్టాప్ డయేరియా క్యాంపెయిన్” కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, జూన్ 1 నుంచి 15వ తేదీ వరకు మొదటి దశలో అవగాహన కార్యక్రమాలు, జూన్ 16 నుంచి జూలై 31 వరకు రెండో దశలో క్షేత్రస్థాయి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు మొదటి దశలో అతిసార వ్యాధి నివారణ, పరిశుభ్రత, సురక్షిత తాగునీటి వినియోగం, చేతుల పరిశుభ్రత, తల్లి పాల ప్రాముఖ్యత, పోషకాహారం తదితర అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండో దశలో జిల్లాలోని ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్, జింక్ డిపోలను ఏర్పాటు చేసి అవసరమైన వారికి తక్షణం అందుబాటులో ఉంచేలా చర్యలు చేపడతామన్నారు. ప్రతి ఆశా ఆరోగ్య కార్యకర్త ఇంటింటికి వెళ్లి ఐదేళ్లలోపు పిల్లలను గుర్తించి ప్రతి ఇంటిలో ఓఆర్ఎస్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. గ్రామస్థాయిలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అతిసార వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, చికిత్స విధానాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అతిసారం కారణంగా శరీరంలో నీటి శాతం వేగంగా తగ్గిపోతుందని, ఇది చిన్నారులకు ప్రాణాపాయ పరిస్థితులను కలిగించే అవకాశం ఉందని తెలిపారు. విరోచనాలు ప్రారంభమైన వెంటనే ఓఆర్ఎస్ ద్రావణాన్ని అందించి చికిత్స ప్రారంభించాలని, ప్రతి కుటుంబానికి ఓఆర్ఎస్ తయారీ విధానం గురించి తెలియజేయాలని సూచించారు. ప్రతి విరోచనం తర్వాత చిన్నారులకు ఓఆర్ఎస్ ద్రావణం తాగించడం ద్వారా డీహైడ్రేషన్‌ను నివారించవచ్చని వివరించారు. జాతీయ టీకాల కార్యక్రమంలో భాగంగా రోటా వైరస్ టీకాను ప్రతి అర్హత కలిగిన చిన్నారికి అందేలా చర్యలు తీసుకోవాలని, రోటా వైరస్ వల్ల వచ్చే



అతిసార కేసులను తగ్గించడంలో ఈ టీకా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అదేవిధంగా రోటా వైరస్, తట్టు తదితర టీకాలను పూర్తిస్థాయిలో వేయించాలని, విటమిన్-ఏ సిరప్‌ను కూడా తప్పనిసరిగా అందించాలని సూచించారు. జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలు, స్లమ్ ఏరియాలు, వలస కార్మికులు అధికంగా నివసించే ప్రాంతాలు, అనాథాశ్రమాలు వంటి అధిక ప్రమాద ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యులు, సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఈ ప్రాంతాల్లో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందించాలన్నారు “అతిసార వ్యాధి నుండి మీ పిల్లలను రక్షించుకోండి” అనే నినాదంతో ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని డాక్టర్ అనిత పిలుపునిచ్చారు. సబ్బు, నీటితో తరచూ చేతులు శుభ్రంగా కడుక్కోవడం, సురక్షితమైన తాగునీటిని వినియోగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఎల్లప్పుడూ మరుగుదొడ్లను ఉపయోగించడం, మొదటి ఆరు నెలల పాటు శిశువులకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, అనంతరం తగిన అనుబంధ ఆహారం, పోషకాహారం అందించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా అతిసార వ్యాధిని సమర్థవంతంగా నివారించి చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసాద్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డిపిఓ ప్రశాంతి, సుమన్, వసుమతి, రాజేష్, నీలిమ, దిశా కోఆర్డినేటర్ సిబ్బంది, సావిత్రి తదితర ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్క సుమన్ అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ ధర్నా

**బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్**




**మంచిర్యాల, 1, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్ను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందని ఆరోపిస్తూ, మంచిర్యాల కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జి వద్ద ధర్నా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ కుమార్ ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాజకీయ కక్షసాధింపులో భాగంగానే బాల్క సుమన్‌ను అరెస్టు చేశారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. వెంటనే బాల్క సుమన్‌ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, టిబీజీకేఎస్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బాల్క సుమన్ విడుదలయ్యే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

## ఆదిలాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా డి.మాదవి

**జిల్లా కలెక్టర్ ను కలిసి బాధ్యతల స్వీకరణ**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 1, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా నూతన విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన డి. మాధవి సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలె క్టర్ రాజర్షి షాని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖలో అమల వుతున్న వివిధ కార్యక్రమాలు, విద్యా అభివృద్ధి పథకాలు, అలాగే విద్యార్థుల సంక్షే మానికి సంబంధించిన అంశాల అమలులో పరస్పర సమ న్వయంతో పనిచేయాలని డి ఈ ఓ కు కలెక్టర్ సూచించారు.

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కలెక్టర్ స్వాగతం



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 1 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొనడానికి జిల్లా కేంద్రానికి వచ్చిన ప్రభు త్వ సలహాదారు షబ్బీర్ అలీ ని పెన్ గంగా గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాం క్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు.

## బదిలీపై వెళ్తున్న ఏఈఓ కు సన్మానం.



జన్నారం మండలంలోని కవ్వాల్ క్లస్టర్ లో తొమ్మిది సంవత్సరాలుగా పనిచేసి సింగరాయపేట క్లస్టర్ కు బదిలీపై వెళు తున్న వ్యవసాయ విస్తరణ అధికారి అక్రముల్లా ఖాన్ ను దేవుని గూడా గ్రామ రెడ్డి సంఘం, బీసీ సంఘం మరియు గ్రామపంచాయతీ సర్పంచ్ రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న ఏఈఓ అక్రముల్లా ఖాన్ వ్యవసాయ శాఖ ప్రతీ కార్యక్రమానికి రైతులకు చేరవేయడంలో, పంట మార్పిడి, ఆయిల్ ఫామ్ సాగులో రైతులను ప్రోత్సహించి, రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారని అన్నారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉండే ఏఈఓ బదిలీపై వెళు తుండడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవుని గూడ, లోత్రొర్రే గ్రామ సర్పంచులు రామటెంకి రాజేష్, బోడ శంకర్ రెడ్డి సంక్షేమ సంఘం, బీసీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అతివలకు ఆపదలో అండగా "ఆదిలాబాద్ షీ టీం"

**మే నెలలో 64 ఫిర్యాదుల పరి ష్కారం -- మహిళల భద్రతకు నిరంతర కృషి**
**55 మంది ఆకతాయిలను రె డ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న షీ టీం**
**2 ఎఫ్ఐఆర్‌లు, 40 పెట్టి కేసులు నమోదు 4 బాల్య వివాహాలను అడ్డు కొని బాలికల భవిష్యత్తుకు భరోసా**
**42 అవగాహన కార్యక్రమాలు, 46 గ్రామాల సందర్శన, 64 కౌ న్సిలింగ్‌లతో సేవలు**
**మహిళలు, బాలికలు నిర్భయంగా షీ టీంను సంప్రదించాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 1 (ప్రజా జ్యోతి)**మహిళలు, బాలికల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఆదిలాబాద్ జిల్లా షీ టీం బృందం మే నెల లో విశేష సేవలు అందించిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ షీ టీం నిర్వహించిన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. మే నెలలో జిల్లాలో మొత్తం 64 ఫిర్యాదులు (పిటిష న్లు) అందగా, వాటిపై తక్షణ స్పందనతో చర్యలు తీసుకున్నట్లు తెలి పారు. మహిళలు, బాలికలను వేధింపులకు గురిచేస్తున్న 55 మం ది ఆకతాయిలను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరి గిందన్నారు. వీరిలో 40 మంది పై పెట్టి కేసులు నమోదు చేయగా, 18 మందికి కౌన్సి లింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. 40 పెట్టి కేసు లు, అలాగే 2 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మ హిళల పట్ల నేరాలు, వేధింపుల విషయంలో రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసు కుంటున్నామని స్పష్టం చేశారు. బాల్య వివాహాల నిర్మూలనలో భాగంగా షీ టీం అప్రమత్తంగా వ్యవహ రించి 4 బాల్య వివాహాలను అడ్డుకొని సంబం ధిత కుటుంబాలకు చట్టపర మైన అవగాహన కల్పించిన ట్లు తెలిపారు. మహిళల భద్ర త, సైబర్ నేరాలు, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, మహి ళల హక్కులు తదితర అంశాలపై జిల్లావ్యాప్తంగా 42 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, 46 గ్రామాలను సందర్శించి ప్రజలకు అవగా హన కల్పించినట్లు చెప్పారు. అలాగే వివిధ సమస్యలతో బాధపడుతున్న మహిళలు, యువతకు 64 కౌన్సిలింగ్



కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇక బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో షీ టీం సభ్యులు నిరంతరం నిఘా ఉంచుతూ 114 హాట్‌స్పాట్లలో తనిఖీలు నిర్వహిం చినట్లు తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులు, ఇ బ్బందులు ఎదురైనా భయప డకుండా వెంటనే డయల్-10 0 లేదా 8712659953 నంబర్ ద్వారా ఆదిలాబాద్ షీ టీంను సంప్రదించాలని జిల్లా ఎస్పీ సూచించారు. మహిళల భద్రత, గౌర వ పరిరక్షణ కోసం జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధాజ్ఞల కొనసాగింపు

అనుమతి లేని డ్రోన్లు, డీజే సౌండ్స్‌పై కఠిన చర్యలు
ధర్నాలు, ర్యాలీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి
రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, 1, జూన్ (ప్రజాజ్యోతి):**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేకుండా డీజే సౌండ్స్ వినియోగించడం, డ్రోన్లు ఎగరవేయడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను మరో నెల రోజుల పాటు కొనసాగిస్తున్నట్లు అంబర్ కిషోర్ ఝా సోమవారం తెలిపారు. మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మద్యం మత్తులో వీధులు, రహదారులపై అసభ్యంగా ప్రవర్తించడం వల్ల ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు జూన్ 1 నుంచి జూలై 1 వరకు అమల్లో ఉంటాయని, ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్-223, హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం--1348 ఫసలీ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే కమిషనరేట్ పరిధిలో భారీ శబ్దాలతో డీజే సౌండ్స్ వినియోగంపై నిషేధాన్ని కూడా పొడిగించి నట్లు తెలిపారు. చిన్నారులు, వృద్ధులు, రోగులు, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమాలకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. ఇదే సమయంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్--2016, సిటీ పోలీస్ యాక్ట్--1348 ఫసలీ,




పోలీస్ యాక్ట్--1861లోని నిబంధనల ప్రకారం జూన్ 1 నుంచి జూలై 1 వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని సీపీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ కాలంలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించాలంటే ముందస్తు పోలీసు అనుమతి తప్పనిసరిగా పొందాలని సూచించారు. బంద్‌ల పేరుతో సంస్థలు, కార్యాలయాల ను బలవంతంగా మూసివేయించ డం, బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడాలని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా విజ్ఞప్తి చేశారు.

## కాళేశ్వరంలో సరస్వతి అంత్య పుష్కర స్నానం

ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ



**మంచిర్యాల, 1, జూన్ (ప్రజాజ్యోతి)**: సరస్వతి అంత్య పుష్కరాల సంద ర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కాళేశ్వ రంలోని త్రివేణి సంగమంలో సోమ వారం పవిత్ర స్నానం ఆచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణలకు ఆలయ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. భాజా భజంత్రీల నడుమ ఘనంగా ఆలయానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓతో పాటు వేద పండితులు ఆశీర్వచనా లు అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, కాళేశ్వరం తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. సరస్వతి అంత్య పుష్కరాలు భక్తులకు అత్యంత పవిత్రమైన అవకాశమని, రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారి ఆశీస్సు లతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సరస్వతి అంత్య పుష్కరాలు రాష్ట్ర ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంచుతున్నాయని, భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు కాళేశ్వరానికి తరలివచ్చి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి, శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పిన్నారం గ్రామంలో నీటి ఎద్దడికి చెక్

బోర్‌వెల్ ను ప్రారంభించిన మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ



**మంచిర్యాల, 1, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం పిన్నారం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కలిసి కొత్తగా ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌ను సోమవారం ప్రారంభించారు. గ్రామంలో గత కొంతకాలంగా తీవ్ర నీటి ఎద్దడి నెలకొనడంతో స్థానికులు సమస్యను మంత్రి, ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన వారు బోర్‌వెల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టగా, పనులు పూర్తికావడంతో ప్రారంభించి గ్రామ ప్రజలకు అంకితం చేశారు. బోర్‌వెల్ ప్రారంభం కావడంతో గ్రామంలో తాగునీటి సమస్యకు ఉపశమనం లభించనున్నదని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రతి గ్రామంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపారు. ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ ఏరియాలో " మే "ఉత్పత్తి లక్ష్యాలు

భూగర్భ గనులు (యూజీ) మాత్రం మెరుగైన పనితీరు

ఓపెన్‌కాస్ట్ గనుల పనితీరు ప్రభావం

మే నెలలో 58 శాతం మాత్రమే లక్ష్య సాధన

**మంచిర్యాల, 1, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలో మే–2026 నెలకు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు ఆశించిన మేర నెరవేరలేదు. ముఖ్యంగా ఓపెన్‌కాస్ట్ గనుల్లో ఉత్పత్తి తీవ్రంగా తగ్గడంతో ఏరియా మొత్తం ఉత్పత్తి లక్ష్య సాధన 58 శాతానికే పరిమితమైంది. మే నెలలో మొత్తం 5 లక్షల 47 వేల 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించగా, 3 లక్షల 16 వేల 447 టన్నుల ఉత్పత్తి మాత్రమే నమోదైంది. దీంతో లక్ష్య సాధన 58 శాతంగా నమోదైంది. గత ఏడాది మే నెలతో పోలిస్తే 2 లక్షల 42 వేల 276 టన్నుల ఉత్పత్తి తగ్గింది. భూగర్భ గనులు (యూజీ) మాత్రం మెరుగైన పనితీరు కనబరిచాయి. మొత్తం 1 లక్ష 17 వేల 500 టన్నుల లక్ష్యానికి గాను 1 లక్ష 13 వేల 338 టన్నులు ఉత్పత్తి చేసి 96 శాతం లక్ష్య సాధన నమోదు చేశాయి. ఆర్కే–5 గని 100 శాతం, ఆర్కే–ఎన్‌టీ 101 శాతం, ఎస్ఆర్‌పీ–1 గని 118 శాతం లక్ష్య సాధనతో ముందంజలో నిలిచాయి. ఆర్కే–7 గని 96 శాతం, ఎస్ఆర్‌పీ 3�do3ఏ గని 96 శాతం సాధించగా, ఐకే–1ఏ గని 85 శాతం లక్ష్య సాధన నమోదు చేసింది. గత ఏడాది మూసివేసిన ఆర్కే–6 గనిలో ఈసారి ఉత్పత్తి లేకపోవడంతో 14,356 టన్నుల వ్యత్యాసం నమోదైంది. యూజీ గనుల మొత్తం ఉత్పత్తి గత ఏడాదితో పోలిస్తే 5,217 టన్నులు తగ్గింది. ఇక ఓపెన్‌కాస్ట్ గనుల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఎస్ఆర్‌పీ ఓసీ–2లో 3.50 లక్షల టన్నుల లక్ష్యానికి గాను కేవలం 1 లక్ష 71 వేల 544 టన్నులే ఉత్పత్తి కాగా, లక్ష్య సాధన 49 శాతానికి పరిమితమైంది. ఐకే ఓసీపీ 80 వేల టన్నుల లక్ష్యానికి గాను 31,565 టన్నులు మాత్రమే ఉత్పత్తి చేసి 39 శాతం లక్ష్య సాధన నమోదు చేసింది. ఓపెన్‌కాస్ట్ గనుల మొత్తం ఉత్పత్తి 4.30 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2,03,109 టన్నులుగా ఉండి 47 శాతం మాత్రమే సాధ్యమైంది. ఓవర్‌బర్డెన్ (ఓబీ) తొలగింపు పనుల్లోనూ లక్ష్యాల కంటే వెనుకబాటుతనం కనిపించింది.



శ్రీరాంపూర్ ఏరియాలో మే-2026 ఉత్పత్తి, ఉత్పాదక వివరాలు

మొత్తం బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధన 58% మాత్రమే – ఓపెన్‌కాస్ట్ గనుల పనితీరు ప్రభావం

1. బొగ్గు ఉత్పత్తి (టన్నులు)

| గని | మే-26 లక్ష్యం (T) | మే-26 ఉత్పత్తి (T) | మే-26 సాధన (%) | మే-25 ఉత్పత్తి (T) | వ్యత్యాసం (+/-) |
|---|---|---|---|---|---|
| RK 5 | 23,000 | 22,972 | 100 | 22,387 | 586 |
| RK 6 | - | - | - | 14,356 | -14,356 |
| RK 7 | 30,000 | 28,876 | 96 | 25,674 | 3,202 |
| RK - NT | 13,500 | 13,627 | 101 | 14,032 | -405 |
| SRP 1 | 5,000 | 5,916 | 118 | 6,424 | -509 |
| SRP 3&3A | 26,000 | 25,025 | 96 | 19,312 | 5,713 |
| IK 1A | 20,000 | 16,922 | 85 | 16,370 | 553 |
| UG MINES (మొత్తం) | 1,17,500 | 1,13,338 | 96 | 1,18,555 | -5,217 |
| SRP OC-II | 3,50,000 | 1,71,544 | 49 | 3,54,769 | -1,83,224 |
| IK OCP | 80,000 | 31,565 | 39 | 85,400 | -53,835 |
| OC TOTAL (మొత్తం) | 4,30,000 | 2,03,109 | 47 | 4,40,168 | -2,37,059 |
| TOTAL (మొత్తం) | 5,47,500 | 3,16,447 | 58 | 5,58,723 | -2,42,276 |

2. ఓబీ తొలగింపు (లక్షల క్యూబిక్ మీటర్లు - LBCM)

| ఓసీ యూనిట్ | మే-26 లక్ష్యం | మే-26 ఉత్పత్తి | మే-26 సాధన (%) | మే-25 ఉత్పత్తి | వ్యత్యాసం (+/-) |
|---|---|---|---|---|---|
| SRPOC-CRR | - | - | - | 12.36 | - |
| SRPOC-GVR | - | - | - | 8.64 | - |
| SRPOC-HCPL | 14.35 | 9.89 | 69 | - | - |
| SRPOC-NEW | - | - | - | - | - |
| SRPOC-SCCL | - | 1.48 | - | - | - |
| IKOC-Varaha | - | - | - | 10.00 | - |
| IKOC-NEW | - | - | - | - | - |
| IKOC-SCCL | - | 0.89 | - | - | - |
| TOTAL OB | 14.35 | 12.26 | 85.44 | 31.00 | -18.74 |

3. డిస్పాచ్ (టన్నులు)

| మే-26 రైల్వే | మే-26 రోడ్ | మే-26 మొత్తం | మే-25 మొత్తం | వ్యత్యాసం (+/-) |
|---|---|---|---|---|
| 2,78,733 | 16,492 | 2,95,224 | 5,67,563 | -2,72,339 |

4. అందుబాటులో ఉన్న యంత్రాలు

| మే-26 | మే-25 | వ్యత్యాసం (+/-) |
|---|---|---|
| 73 | 141 | -68 |

యూజీ గనులు మెరుగైన పనితీరు కనబరిచినా, ఓసీ గనుల ఉత్పత్తి, ఓబీ తొలగింపు, డిస్పాచ్ తగ్గుదల కారణంగా శ్రీరాంపూర్ ఏరియా మొత్తం పనితీరు ఆశించిన స్థాయిలో లేదు.

14.35 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 12.26 లక్షల క్యూబిక్ మీటర్లు మాత్రమే తొలగించి 85.44 శాతం లక్ష్య సాధన నమోదు చేశారు. గత ఏడాది ఇదే నెలలో 31 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించగా, ఈసారి 18.74 లక్షల క్యూబిక్ మీటర్ల తగ్గుదల నమోదైంది. బొగ్గు రవాణా (డిస్పాచ్)లో కూడా గణనీయమైన తగ్గుదల కనిపించింది. మే నెలలో రైల్వే ద్వారా 2,78,733 టన్నులు, రోడ్డు మార్గంలో 16,492 టన్నులు కలిపి మొత్తం 2,95,224 టన్నుల బొగ్గు రవాణా జరిగింది. గత ఏడాది ఇదే నెలలో 5,67,563 టన్నుల డిస్పాచ్ నమోదవగా, ఈసారి 2,72,339 టన్నులు తగ్గింది. ఏరియాలో పనిచేస్తున్న మొత్తం 73 రోజువారీ యంత్రాల్లో కేవలం 73 యంత్రాలు మాత్రమే అందుబాటులో ఉండగా, గత ఏడాది ఇదే సమయంలో 141 యంత్రాలు పనిచేశాయి. దీంతో 68 యంత్రాల కొరత ఏర్పడినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మే నెలలో భూగర్భ గనులు సంతృప్తికర పనితీరు కనబరిచినప్పటికీ, ఓపెన్‌కాస్ట్ గనులలో ఉత్పత్తి, ఓబీ తొలగింపు, డిస్పాచ్ తగ్గుదల కారణంగా శ్రీరాంపూర్ ఏరియా మొత్తం పనితీరు ఆశించిన స్థాయిలో లేకపోయిందని గణాంకాలు సూచిస్తున్నాయి. అధికారులు రాబోయే నెలల్లో ఉత్పత్తి పెంపుపై ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాన్ని సాధిస్తామని తెలిపారు

# రాళ్లవాగు బ్రిడ్జి నిర్మాణ పనులు తక్షణమే నిలిపివేయాలి

రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



**మంచిర్యాల, 1, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని అమరవీరుల స్థూపం సమీపంలో రాళ్లవాగుపై నిర్మిస్తున్న 100 అడుగుల వెడల్పు గల వంతెన నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. ఈ మేరకు సన్ సిటీ కాలనీ వాసులు సోమవారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రాళ్లవాగుపై చేపడుతున్న ఆరు లేన్ల వంతెన నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని కోరారు. భారీ స్థాయిలో వంతెన నిర్మాణం చేపట్టడం వల్ల సన్ సిటీ కాలనీలో నివసిస్తున్న 200కు పైగా కుటుంబాలకు రాకపోకల ఇబ్బందులు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో అంత పెద్ద వంతెన అవసరం లేకపోయినా స్థానిక ఎమ్మెల్యే కమిషన్ల కోసం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నారని ఆరోపించారు. రాళ్లవాగు కాజ్‌వేపై కొత్త వంతెన నిర్మాణం అవసరమే అయినప్పటికీ, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా భారీ వంతెన నిర్మించడం సమంజసం కాదన్నారు. కార్మెల్ స్కూల్ సమీపంలో రాళ్లవాగుపై నిర్మించిన వంతెన తరహాలోనే, అదే ఎత్తుతో ఇక్కడ కూడా వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్మాణ పనులను నిలిపివేసి స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో బాధిత కుటుంబాలతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో అమిరిశెట్టి రాజ్‌కుమార్, రంగ శ్రీశైలం, కార్పొరేటర్ కస్తూరి నాగరాజు, మెట్టుపల్లి జయరామరావు, నాంపల్లి శ్రీనివాస్, అదే ప్రేమ్‌సింగ్, నాగుల రాజన్న, తుల పెద్దన్న, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం.



**జన్నారం,జూన్1(ప్రజాజ్యోతి)** పేదోడి సొంతింటి కల నెరవేర్చడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, ఎంపీడీవో ఉమర్ షరీఫ్ లు అన్నారు.మండలంలోని పొనకల్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు కొత్తకొండ గంగాధర్ నూతన గృహ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సొంత ఇంటి కల కలగానే మిగిలిపోకుండా నిజం కావాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని ఆయన తెలిపారు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ లైకత్ అలీ, మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, ఉపసర్పంచ్ అప్పాల జలపతి, పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్తా, బిల్ కలెక్టర్ అనిల్, వార్డు సభ్యులు మరియు జిపి సిబ్బంది పాల్గొన్నారు

## తెలంగాణ యువత భవిష్యత్తును రాజకీయాల కోసం తాకట్టు పెడుతున్న కేటీఆర్



పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ

**మంచిర్యాల, 1, జూన్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ యువత భవిష్యత్తుపై బాధ్యతాయుతమైన దృక్పథం లేకుండా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ విమర్శించారు. యువతను అభివృద్ధి దిశగా నడిపించాల్సిన నాయకులు వారిని కేసులు, ఆందోళనల వైపు ప్రోత్సహించడం దురదృష్టకరమని ఆయన అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన ఎంపీ వంశీకృష్ణ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. "30 కేసులు ఉంటేనే నాయకుడు అవుతాడని యువతను ప్రేరేపించడం బాధ్యతారాహిత్యం. నాయకులు విలాసవంతమైన జీవితం గడుపుతూ, యువత మాత్రం కేసుల్లో చిక్కుకుని జైళ్ల పాలవ్వాలనే ఆలోచన సరైంది కాదు" అని విమర్శించారు. తెలంగాణ యువత భవిష్యత్తుతో కేటీఆర్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించిన ఆయన, రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తోందన్నారు. ముఖ్యంగా నైపుణ్యాభివృద్ధి, కృత్రిమ మేధస్సు మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల్లో శిక్షణ అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అధునాతన శిక్షణ కేంద్రాలను విస్తరించే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 65 అధునాతన శిక్షణ కేంద్రాలు పనిచేస్తుండగా, మరో 65 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కేంద్రాల ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి, మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాల్సిన ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతూ యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఎంపీ వంశీకృష్ణ విమర్శించారు. తెలంగాణ యువత చదువు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సాధన వైపు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# సింగరేణిలో డిపెండెంట్‌లకు నియామక పత్రాలు ఇవ్వాలని

### జూన్ 3న శ్రీరాంపూర్ ఏరియా జి.ఎం కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి ఎస్‌కే బాజీ సైదా

**మంచిర్యాల, 1, జూన్ (ప్రజాజ్యోతి):** సింగరేణిలో డిపెండెంట్‌లకు వెంటనే ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 3న ఉదయం 10 గంటలకు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి ఎస్‌కే బాజీ సైదా సోమవారం పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ, సింగరేణి లో కారుణ్య ప్రాతిపదికన ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగుల కుటుంబాలకు చెందిన 400 మందికి పైగా డిపెండెంట్‌లు ఇప్పటికీ నియామక పత్రాల కోసం నిరీక్షిస్తున్నారని తెలిపారు. వారికి ఇప్పటివరకు ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందకపోవడంతో కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. గత రెండేళ్లుగా ఉపాధి కోసం ఎదురుచూస్తున్న డిపెండెంట్‌లు తమ సమస్య పరిష్కారం కోసం పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఫలితం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిపెండెంట్‌ల సమస్యను దృష్టిలో ఉంచుకుని గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించి యాజమాన్యానికి వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించిందని తెలిపారు. డిపెండెంట్‌లకు తక్షణమే నియామక పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ



నిర్వహిస్తున్న ఈ ధర్నాలో సంబంధిత డిపెండెంట్‌లు, కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్‌కే బాజీ సైదా కోరారు.

# జూలై 7న సింగరేణి పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలి

**కార్మికులంతా భాగస్వాములు కావాలి**

**టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**మంచిర్యాల, 1, జూన్ (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీల అమలుపై చైతన్యం కల్పించేందుకు జూలై 7న రామగుండంలో నిర్వహించనున్న సింగరేణి పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవ అధ్యక్షుడు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. జూలై 7న అసెంబ్లీలో ఉప నాయకుడు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్న సింగరేణి పరిరక్షణ సదస్సు ఏర్పాట్లపై గోదావరిఖనిలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొందిన యువతకు సంస్థ ప్రస్తుత పరిస్థితులను వివరించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కారుణ్య నియామకాల కోసం ఎదురు చూస్తున్న కుటుంబాలు, అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ కార్మికుల సమస్యల పరిష్కారానికి వెంటనే మెడికల్ బోర్డులను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. గత గుర్తింపు సంఘాల ఎన్నికల్లో కార్మికులు ఎన్నుకున్న ప్రతినిధి సంఘాలను పక్కనపెట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఈ అంశాలన్నింటిపై కార్మికులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న సదస్సుకు భారీ ఎత్తున కార్మికులను సమీకరించాలని పిలుపునిచ్చారు. పరిసర డివిజన్లలోని టీబీజీకేఎస్ శ్రేణులు ప్రతి గని, ప్రతి విభాగంలో కార్మికులను వ్యక్తిగతంగా కలిసి సదస్సు ఉద్దేశాలను వివరించాలని సూచించారు. అంచనాలకు మించి కార్మికులు పాల్గొనేలా కృషి చేసి, సంస్థ పరిరక్షణతో పాటు టీబీజీకేఎస్ మరింత పటిష్టం అయ్యేలా పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రాంమూర్తి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి, కేంద్ర కోశాధికారి చెల్పూరి సతీష్, వైస్ ప్రెసిడెంట్లు వడ్డెపల్లి శంకర్, ఐలి శ్రీనివాస్, మేడిపల్లి సంపత్, బండి రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే మంగీలాల్, పింగిలి సంపత్ రెడ్డి, పానుగంటి సత్తయ్య, అబ్బు శ్రీనివాస్ రెడ్డి, పెండ్రి అన్వేష్ రెడ్డి, పొగాకు రమేష్, మామిడి తిరుపతి, దూట శేషగిరి, దేవ శ్రీనివాస్, ఈసంపెల్లి రమేష్, మారిన వెంకటేశ్వర్లు, బొంగు వెంకటేష్, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఆలువాల బాపురావు పాల్గొన్నారు ఈ సదస్సు విజయవంతానికి కార్యాచరణను రూపొందించారు.

## జిల్లా పరిషత్ విద్యార్థినిలు బాసర ఐఐఐటికి ఎంపిక..



**లక్షెట్టిపేట జూన్ 01(ప్రజా జ్యోతి)** స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థినిలు బాసర ఐఐఐటికి ఎంపిక య్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి జి. శైలజ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మాటేటి రిషిక, మేడి తిరుమల నిన్న ప్రకటించిన బాసర ఐఐఐటి రిజల్ట్స్ నందు ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం మా పాఠశాల కు గర్వకారణం అని ఆమె అన్నారు. తరువాత ఆ పాఠశాల ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కొనియాడుతూ భవిష్యత్తు లో మంచి పేరు సాధించాలని కోరుతూ గవర్నమెంట్ పాఠశాలలు అన్ని రంగాలలో ముందు వరస ఉంటుంది అని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ బడులలో తప్పక చదివించాలని కోరారు.

## చట్టాలపై అవగాహన ప్రతీ ఒక్కరికి అవసరం.




**లక్షెట్టిపేట జూన్ 01(ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉంటే సమస్యల పరిష్కారం సులభం అవుతుందని స్వధర్మ ఫౌండేషన్ అధ్యక్షుడు కుడెల్లి అశోక్ అన్నారు. లక్షెట్టిపేట మండలంలోని జెండావెంకటాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తలమల గిరిజన గ్రామంలో ఆదివారం స్వధర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏజెన్సీ చట్టాలతోపాటు నూతన చట్టాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. అనంతరం అంబేద్కర్ గురించి అవగాహన కల్పించి ఆయన జీవిత చరిత్ర పుస్తకాలు గిరిజన విద్యార్థులకు అందజేశారు. అనంతరం న్యాయవాది రెడ్డిమల్ల ప్రకాశం అక్షరాస్యత ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రెడ్డిమల్ల ప్రకాశం తలమల వార్డు సభ్యుడు బొజ్జిరావు చిత్రు కిష్టు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ అవతరణ వేడుకలు

**కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలి**

**చెన్న సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు**



**మంచిర్యాల, 1,జూన్ ( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవ వేడుకలను నేడు (జూన్ 2న) చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ తెలిపారు. ఉదయం 8:30 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు సమయపాలన పాటిస్తూ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ స్ఫూర్తిని చాటాలని చెన్న సూర్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

# టార్గెట్ సాధనకు ముందస్తు ప్రణాళికలతో కృషిచేస్తున్నాము

భద్రత విషయంలో రాజీ పడేది లేదు

శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్




**మంచిర్యాల, 1, జూన్ (ప్రజాజ్యోతి):**సింగరేణి సంస్థ నిర్దేశించిన 2026--27 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు ముందస్తు ప్రణాళికలతో కృషి చేస్తున్నామని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మే నెల ఉత్పత్తి, ఉత్పాదకత, భద్రతా చర్యలు, సంక్షేమ కార్యక్రమాల వివరాలను తెలిపారు శ్రీరాంపూర్ ఏరియా మే నెల ఉత్పత్తి లక్ష్యం 5,47,500 టన్నులకు గాను 3,16,447 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. భూగర్భ గనుల్లో ఆర్కే-5 గని 100 శాతం, ఆర్కే-ఎన్టీఎం 101 శాతం, ఎస్ఆర్పీ-1 గని 118 శాతం ఉత్పత్తి సాధించి లక్ష్యాలను అధిగమించాయని పేర్కొన్నారు. ఎస్ఆర్పీ-3, ఆర్కే-7 గనులు 96 శాతం సాధనతో స్వల్పంగా వెనుకబడ్డాయని, ఐకే-1ఏ గని 85 శాతం ఉత్పత్తి సాధించిందన్నారు. మొత్తంగా భూగర్భ గనులు 96 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకున్నాయని వివరించారు. ఉపరితల గనుల్లో ప్రైవేట్ కాంట్రాక్టు ఒప్పందాలకు సంబంధించిన సమస్యల కారణంగా ఆశించిన స్థాయిలో ఉత్పత్తి జరగలేదన్నారు. శ్రీరాంపూర్ ఓసీలో ఇప్పటికే ఒక ప్రైవేట్ కాంట్రాక్టు పనులు కొనసాగుతున్నాయని, జూన్ 3 నుంచి మరో కాంట్రాక్టు ప్రారంభం కానుందని చెప్పారు. దీంతో ఎస్ఆర్పీ ఓసీలో ఉత్పత్తి గణనీయంగా పెరిగే అవకాశముందని తెలిపారు. ఐకే ఓసీకి సంబంధించిన టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలో అక్కడ కూడా ఉత్పత్తి ప్రారంభమవుతుందన్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం నిర్దేశించిన 64 లక్షల 30 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. గనుల వారీగా ఉత్పత్తి పెంపు లక్ష్యంగా ఏప్రిల్ 18 నుంచి 23 వరకు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించామని, ఈ సమావేశాల్లో సంస్థ వాస్తవ పరిస్థితులను వివరించి, సింగరేణి మనుగడ కోసం అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరాన్ని తెలియజేసినట్లు తెలిపారు . జూన్ నెలలో గనుల్లో భద్రతా ప్రమాణాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జీఎం తెలిపారు. గనుల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సేఫ్టీ అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని స్పష్టం చేశారు. కార్మికుల ప్రాణ రక్షణే ప్రథమ ప్రాధాన్యతగా భావిస్తూ భూగర్భ, ఉపరితల గనుల్లో అన్ని రకాల భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి కార్మికుడు సురక్షితంగా విధులు నిర్వహించేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జూన్ 2న శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం తెలంగాణ రన్, ర్యాలీ, సాయంత్రం ప్రగతి స్టేడియంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. సంక్షేమ కార్యక్రమాల వివరాలను వెల్లడిస్తూ, కారుణ్య నియామకాల ద్వారా శ్రీరాంపూర్ ఏరియాలో మెడికల్ ఇన్వాలిడేషన్కు గురైన ఉద్యోగుల వారసుల్లో 3,896 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. అలాగే 283 మంది ఉద్యోగులకు ఎస్ఎల్పీ చెల్లింపులు, 23 మందికి ఎంఎంసీ ప్రయోజనాలు అందించినట్లు పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ పొందిన 9,757 మంది ఉద్యోగులకు సీపీఆర్ఎంఎస్ కింద మెడికల్ కార్డులు అందజేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్వోటూ జీఎం ఎన్. సత్యనారాయణ, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్. సురేందర్ పాల్గొన్నారు.

## ద్రవ్యోల్బణం పెరుగుతోంది...

సింగరేణి పెన్షనర్ల పెన్షన్ ఎందుకు పెరగడం లేదు.....?

సింగరేణి రిటైర్డ్ కార్మికుల ప్రధాన ఆవేదన




**మంచిర్యాల, 1, జూన్ (ప్రజాజ్యోతి):**ద్రవ్యోల్బణం పెరుగుతోంది... సింగరేణి పెన్షనర్ల పెన్షన్ ఎందుకు పెరగడం లేదని సింగరేణి రిటైర్డ్ కార్మికుల ప్రధాన ఆవేదన ఇదేనని విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు. శవ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలు, వైద్య ఖర్చులు, విద్యుత్ ఛార్జీలు, రవాణా వ్యయాలు నిరంతరం పెరుగుతున్నప్పటికీ, కోల్ మైన్స్ పెన్షన్ పొందుతున్న వేలాది మంది పదవీ విరమణ చేసిన కార్మికుల పెన్షన్ మాత్రం సంవత్సరాలుగా గణనీయంగా పెరగకపోవడం ఆందోళన కలిగిస్తోందని వారు తెలిపారు.పెన్షన్ అనేది కేవలం పదవీ విరమణ తర్వాత అందించే ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, కార్మికుడు తన జీవితకాలం చేసిన శ్రమకు లభించే సామాజిక భద్రత అని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న జీవన వ్యయాలకు అనుగుణంగా పెన్షన్ పెరగకపోవడంతో రిటైర్డ్ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా సింగరేణి కార్మికులు భూగర్భ గనుల్లో ప్రాణాలను పణంగా పెట్టి దేశ పారిశ్రామికాభివృద్ధికి, ఆర్థిక పురోగతికి విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. వారి శ్రమతో ప్రభుత్వాలకు, సంస్థలకు కోట్లాది రూపాయల ఆదాయం సమకూరినప్పటికీ, పదవీ విరమణ అనంతరం కనీస జీవన అవసరాలను కూడా తీర్చుకోలేని స్థాయిలో పెన్షన్ ఉండటం విచారకరమన్నారు. ఈ నేపథ్యంలో కోల్ మైన్స్ పెన్షన్కు ద్రవ్యోల్బణ సూచీ (డియర్నెస్ రిలీఫ్)ను అనుసంధానం చేయాలని, ప్రస్తుత జీవన వ్యయాలకు అనుగుణంగా కనీస పెన్షన్ను పెంచాలని, ప్రతి సంవత్సరం పెన్షన్ను సమీక్షించే విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న పెన్షన్ సంస్కరణలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన సింగరేణి రిటైర్డ్ కార్మికుల జీవన భద్రతను కాపాడటం ప్రభుత్వం, యాజమాన్యం, సంబంధిత సంస్థల బాధ్యత అని పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం పెరుగుతున్న కాలంలో పెన్షన్ స్థిరంగా ఉండటం సామాజిక న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని, రిటైర్డ్ కార్మికుల గౌరవప్రదమైన జీవనానికి తగిన పెన్షన్ పెంపు అత్యవసరమని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఆళవందార్ వేణుమాధవ్, రాళ్లబండి రాజన్నలు వివరించారు .

## సి ఎం ఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**లక్షెట్టిపేట జూన్ 01(ప్రజాజ్యోతి):** లక్షెట్టిపేట మండల కేంద్రంలోని శ్రీరామ రైస్ మిల్ ను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం దండేపల్లి మండలంలోని జై యోగేశ్వర రైస్ మిల్, దండేపల్లి, కొర్విచెల్మ లలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను మండల తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. ధాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేలి (బి) గ్రామంలో అగ్నివీర్ఎంపికైన గొత్రే వేణు, సర్పంచ్ నాగనాథ్ ఘన సన్మానం



**కెరమెరి జూన్ 1 ప్రజాజ్యోతి** కెరమెరి మండల కేంద్రంలోని కెలి బి గ్రామపంచాయతి గ్రామంలోనిగొత్రె జొగాజి -రుక్మ బాయి దంపతులకు ఇద్దరు కుమారులు అక్క చెల్లెలు ఉన్నారు ప్రథమ కుమారుడు వేణు అగ్ని వీర్ ఉద్యోగానికి గ్రామం నుంచిమొదటి సారి ఎంపిక కావడంతో గ్రామంలోని సంబరాలు ఊరట లేదు, గ్రామ సర్పంచ్ చోలే నాగనాథ్ ఉప సర్పంచ్ ఎల్ లింబాజి స్వయంగా వేణుకు శాల వతో ఘనంగా సన్మానించారు ఆర్థిక ఇబ్బందులు పేదరికం ఎదుర్కొంటూనే పట్టుదలతో చదివి అగ్ని వీరు ఉద్యోగాన్ని సాధించిన కెలిబి గ్రామానికి చెందిన యువకు డు వేణు ఆణిముత్యాంగా నిలిచాడు సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ యువత ఉద్యోగ సాధనాలు ముందుకు వచ్చినందుకు ఎంతో గౌరవంగా ఉంది అని అన్నారు. వేణుకు భవిష్యత్తులో దేశ సేవలు మరింత ఉన్నత స్థాయికి చేరాలని అందరూ కోరుకుంటున్నాము గ్రామస్తులు మహిళాలు శుభాకాంక్షలు తెలిపి హర్ష వ్యక్తము చేస్తూ వేణును ఉత్సవంగా అభినందించారు

## బూత్ స్థాయి నుంచే కాంగ్రెస్ బలోపేతం: వొడ్నాల శ్రీనివాస్



**రామకృష్ణాపూర్,జూన్ 1 (ప్రజా జ్యోతి):**క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. పార్టీ సంస్థాగత బలోపేతం, బూత్ స్థాయి కమిటీల నిర్మాణం, బీఎల్ఏ వ్యవస్థ పటిష్టీకరణ, ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, రాబోయే స్థానిక ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి వార్డులో క్రియాశీల కమిటీలను ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడంతో పాటు ఓటరు జాబితాల్లోని లోపాలను సరిదిద్దాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో క్యాతనపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అలాగే ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టడంతో పాటు సోషల్ మీడియా ద్వారా పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

## ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం




**రామకృష్ణాపూర్,జూన్ 1 (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి సభ నేపథ్యంలో, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం దుర్మార్గమని, విపక్షాల నిరసనలకు భయపడే ప్రభుత్వం పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు.?అక్రమంగా అరెస్ట్ చేసిన మాజీ సర్పంచ్ జాడి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రేవెల్లి ఓదేలు, బోయినపల్లి అనిల్ రావు, గడ్డం రాజు, అలుగల సత్తయ్య, కౌన్సిలర్ వేనంక శ్రీనివాస్, నాయకులు ఆర్నే సతీష్, రంగ రాజు, చంద్ర కిరణ్‌లను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

## చెన్నూరు ఎస్‌బీఐ బంగారం కుంభకోణంలో రికవరీ చేసిన బంగారాన్ని బాధితులకు అప్పగించాలి

నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు



**మంచిర్యాల, 1, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎస్‌బీఐ బ్రాంచ్‌లో వెలుగుచూసిన బంగారం కుంభకోణంలో రికవరీ చేసిన బంగారాన్ని అసలైన వినియోగదారులకు తక్షణమే అప్పగించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు. తమ తాకట్టు బంగారాన్ని తిరిగి ఇవ్వాలని కోరుతూ గత రెండు రోజులుగా ఎస్‌బీఐ బ్రాంచ్ ఎదుట సుమారు 400 మంది బాధితులు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి ఆయన సోమవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబ అవసరాలు, ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టిన ఖాతాదారులు నేడు న్యాయం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడడం బాధాకరమన్నారు. దాదాపు రూ.20 కోట్ల విలువైన బంగారం బ్యాంకు నుంచి తరలిపోయేంత వరకు బ్యాంకు అధికారుల నిఘా వ్యవస్థ, ఆడిటింగ్ వ్యవస్థ ఏమైందని ప్రశ్నించారు. వినియోగదారుల ప్రయోజనాలు, భద్రత కంటే బ్యాంకు అధికారులు తమ ఉద్యోగాలను కాపాడుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన విమర్శించారు. రుణాలను పూర్తిగా చెల్లించిన ఖాతాదారులకు కేవలం 20 శాతం కోత విధించి బంగారం విలువ చెల్లిస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రుణాలను చెల్లించిన వారికి ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం 100 శాతం పరిహారం చెల్లించాలనీ, లేకపోతే వారు తాకట్టు పెట్టిన ఆభరణాలనే తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కుంభకోణంలో ఉన్నత స్థాయి బాధ్యులపై చర్యలు తీసుకోకుండా కేవలం దిగువ స్థాయి ఉద్యోగులపైనే చర్యలు తీసుకుని బ్యాంకు అధికారులు చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించి, బాధ్యులైన ప్రతి ఒక్కరిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు పట్టణ అధ్యక్షుడు తుమ్మ శ్రీపాల్, కోటపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దింటి స్వప్న, పున్నమి చంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

### ఏ గూడెంలో గుడిసె లేకుండా పక్కా ఇల్లు నిర్మిస్తాం...

### ఇందిరమ్మ ఇల్లు పొందిన ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పూర్తి చేయాలి

### రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి





**కెరమెరి జూన్ 1,ప్రజా జ్యోతి** రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కొలాం కొఠారి గ్రామపంచాయతీలోని కొత్తగూడ గ్రామంలో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్లను రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క) జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేకానంద, పార్లమెంటు సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు, జిల్లా కలెక్టర్ కె.హరిత, ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మీ, గ్రామ సర్పంచ్ మడావి సంపాబాయి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆదివాసి బిడ్డలందరికీ ప్రభుత్వం నుంచి అమలు చేసే ప్రతి పథకాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వెనుకబడిన ప్రాంతంగా పేరొందిన ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి, ఆదివాసీల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఆదివాసీల జీవితాలలో వెలుగులు నింపుతామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు అందించడం జరిగిందని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ సమన్వయంతో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని గూడాలు, ఆదివాసి ప్రాంతాలలో ప్రత్యేకంగా 21 వేల ఇండ్లు కేటాయించి అర్హులైన వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఏ గిరిజన గూడెంలో గుడిసె లేకుండా పక్క ఇండ్లు నిర్మిస్తామని, అర్హత గల ప్రతి ఒక్కరికి ఇల్లు అందిస్తామని తెలిపారు

## రేవంత్ రెడ్డి సభకు బయలు దెరిన కాంగ్రెస్ శ్రేణులు



**కెరమెరి జూన్ 1 ప్రజ జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, రేవంత్ రెడ్డి,గారు,కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించానున్న శుభ సందర్భంగా,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఉమ్రీ గ్రామ సర్పంచ్ పెద్దలు, మరియు మహిళలు గ్రామ ప్రజలందరూ అధికా సంఖ్యలో కాగజనగర్ ఎక్స్ రోడ్ వద్ద నిర్వహించబడే బాహిరంగ సభకు పెద్ద ఎత్తున బయలుదేరడం జరిగింది

## ఉద్యోగుల నుండి ఈ హెచ్ ఎస్ చందా వసూలు చేయడం మానుకోవాలి

**తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్లజాయింట్ స్ట్రగుల్ కమిటీ డిమాండ్**

**హైద్రాబాద్ :** ఈహెచ్ఎస్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల నుండి ఒకటిన్నర శాతం చందా వసూలు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల స్టేట్ జాయింట్ స్ట్రగుల్ కమిటీ చైర్మన్ తిరుగతం ప్రభాకర్ కన్వీనర్ సయ్యద్ షౌకత్ అలీ, కో- కన్వీనర్లు ఎస్ దేవేందర్, బత్తుల మురళిధర్ గౌడ్, టి హరి కిషన్ తెలిపారు. సోమవారం తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల జాయింట్ స్ట్రగుల్ కమిటీ సమావేశం రాష్ట్ర సమావేశం కమిటీ చైర్మన్ టి ప్రభాకర్ అధ్యక్షతన హైదరాబాద్లోని రాష్ట్ర కార్యాలయం జరిగింది ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని మెజారిటీ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్లు ఎవరు కూడా ఈ హెచ్ ఎస్ చందా ఇవ్వడానికి సుముఖంగా లేరని, ఇది నియమ నిబంధనలకు విరుద్ధమని వారు తెలిపారు. కేవలం నాయకులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తుల వ్యక్తిగత అభిప్రాయాన్ని సార్వజనికం చేయడం అసమంజసమని వారు ఆక్షేపించారు. ఈహెచ్ఎస్ పై పూర్తి స్థాయిలో చర్చ లేకుండా కేవలం నాయకులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తుల సమ్మతి అని చెప్పి, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ వర్గాల మనోభావాలకు విరుద్ధంగా, ఉద్యోగుల వాటాగా ఒకటిన్నర శాతం చందా మినహించడం ప్రభుత్వపరంగా జరిగిన పెద్ద పొరపాటని, దానికి ఉద్యోగ వర్గాల నుండి వ్యక్తమవుతున్న వ్యతిరేకతే నిదర్శనమని వారు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో 2006 సంవత్సరంలో ఏర్పాటు చేసిన తెలంగాణ జాయింట్ స్ట్రగుల్ కమిటీని పునరుద్ధరణ చేయడానికి నిర్ణయం తీసుకున్నామని, త్వరలో భావసారుప్యం గల అన్ని సంఘాలతో చర్చించి, విస్తృత సమావేశం ఏర్పాటు చేసి, ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక మరియు పెన్షనర్ల మనోభావాలు కనుగుణంగా విస్తృత కార్యవర్గం ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. జేఏసీ అంటే ఉద్యోగుల ఆకాంక్షలకు ప్రతిరూపమని, దురదృష్టవశాత్తు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జేఏసీలు అంటే కేవలం భజన సంఘాలుగా, పాలాభిషేకాలు చేసే సంస్థలుగా స్వార్థపరులు తయారు చేశారని, ఇది అత్యంత విచారకరమని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా ఉన్నప్పటికీ, నేతలుగా చెలామణి అవుతున్న వ్యక్తులు ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేయడంలో ఘోరంగా వైఫల్యం చెందడం వల్లనే, నేడు రాష్ట్రంలో ఉద్యోగ వర్గాలకు ప్రభుత్వానికి ఎప్పుడూ లేనంతగా అగాధం ఏర్పడిందని, దానిని సరైన నాయకత్వం ద్వారా పూర్తిగా తొలగించి, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వానికి వాస్తవ రూపంలో తెలియజేయడం ద్వారా సమస్యలను అధిగమిస్తామని వారు తెలిపారు. ఈహెచ్ఎస్ పై రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు వైఖరి అవలంబించవద్దని, ఇది భవిష్యత్తు తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని, ప్రభుత్వం పట్ల ఉద్యోగుల వ్యతిరేకతను తారాస్థాయికి

# సింగరేణిలో పర్సనల్, మెడికల్, ఈఅండ్ఎం విభాగాల్లో భారీ బదిలీలు

**106 మంది అధికారులకు స్థానచలనం**

**జూన్ 8 లోగా కొత్త స్థానాల్లో చేరాలని ఆదేశాలు**




**మంచిర్యాల, 1,జూన్ (ప్రజాజ్యోతి):**సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్)లో పరిపాలనా పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా పర్సనల్, మెడికల్, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ (ఈఅండ్ఎం) విభాగాలకు చెందిన మొత్తం 106 మంది అధికారులకు భారీ స్థాయిలో బదిలీలు, పోస్టింగ్లు కల్పించారు. ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్మెంట్ సెల్ ద్వారా మే 31న జారీ చేసిన వేర్వేరు కార్యాలయ ఉత్తర్వుల మేరకు ఈ మార్పులు అమల్లోకి వచ్చాయి. బదిలీ అయిన అధికారులు జూన్ 8వ తేదీలోపు తమ ప్రస్తుత కార్యాలయాల నుంచి రిలీవ్ అయి కొత్త స్థానాల్లో బాధ్యతలు స్వీకరించాలని యాజమాన్యం ఆదేశించింది. పర్సనల్ విభాగంలో మొత్తం 30 మంది ఉన్నతాధికారులు, మేనేజర్లు, సీనియర్ పర్సనల్ అధికారులకు బదిలీలు, కొత్త పోస్టింగ్లు కల్పించారు. ఆర్జీ-2 ఏరియా పర్సనల్ విభాగంలో ఏజీఎంగా పనిచేస్తున్న పి. అరవింద్రావును హైదరాబాద్ న్యాయ విభాగానికి బదిలీ చేయగా, కార్పొరేట్ ఐఆర్ వింగ్లో డీజీఎంగా ఉన్న వైవీఎల్ వరప్రసాద్ను మెయిన్ హాస్పిటల్ కార్పొరేట్కు నియమించారు. సీపీఆర్ఎంఎస్ సెల్లో పనిచేస్తున్న బి. శివకేశవరావును వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ విభాగానికి మార్చారు. జైపూర్ ఎస్టీపీపీలో ఉన్న డి. కిరణ్బాబును బెల్లంపల్లి ఏరియా పర్సనల్ విభాగానికి బదిలీ చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్గా పనిచేస్తున్న ఎం. రాజేష్ను కార్పొరేట్ వెల్ఫేర్ వింగ్కు, ఆర్జీ-2లో పనిచేస్తున్న ఎన్. వంశీధర్ను ఆర్జీ-3కు, ఆర్జీ-3లో ఉన్న వి. సునీల్ను ఆర్జీ-2కు బదిలీ చేశారు. భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న కె. క్రాంతికుమార్ను శ్రీరాంపూ ర్కు, యెల్లందు ఏరియాలో ఉన్న బి. శ్యాంప్రసాద్ను మంచిర్యాల ఏరియాకు, మంచిర్యాల ఏరియాలోని సింగు శ్రీనివాస్ను ఆర్జీ-2 ఏరియాకు బదిలీ చేశారు. అలాగే యెల్లందు ఏరియాలో పనిచేస్తున్న వరిపెల్లి అజయ్ను ఆర్జీ-1 ఏరియా ఎస్ఎస్బీకి, భూపాలపల్లి ఏరియాలో ఉన్న పసుల శ్రవణ్కుమార్ను ఆర్జీ-2 ఏరియాకు బదిలీ చేశారు. మెయిన్ హాస్పిటల్ కార్పొరేట్లో పనిచేస్తున్న ఖలీల్ అహ్మద్ను సీపీఆర్ఎంఎస్ సెల్కు, జేకే-5 ఓసీలో వెల్ఫేర్ అధికారిగా ఉన్న ఎండీ ఇక్బాల్ షరీఫ్ను మెయిన్ హాస్పిటల్ బిల్లుల విభాగానికి నియమించారు. అదేవిధంగా ఐఆర్ వింగ్ డీజీఎం (పర్సనల్) బి. రాజగోపాల్కు ఎస్ఎస్బీ కార్పొరేట్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించగా, ఐ.ఎ. నరేన్ చక్రవర్తికి ఎస్సీ/ఎస్టీ లియాజన్ సెల్ అదనపు బాధ్యతలు అప్పగించారు.

**8 మంది వైద్యాధికారులకు బదిలీలు................**

మెడికల్ విభాగంలో కూడా పలువురు వైద్యాధికారులకు బదిలీలు, పోస్టింగ్లు కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ జున్నోజు జ్యోత్స్నాదేవిని రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి నుంచి రామగుండం-1 ఏరియా ఆసుపత్రికి, డాక్టర్ ఎల్తూరి రాజును కొత్త గూడెం మెయిన్ హాస్పిటల్ నుంచి రామగుండం-1 ఏరియా ఆసుప త్రికి బదిలీ చేశారు. డాక్టర్ ఉండింటి సుహాసినిని రామగుండం-1 నుంచి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి, డాక్టర్ జి.ఎన్. కృష్ణవేణిని కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నుంచి రుద్రంపూర్ డిస్పెన్సరీకి నియమించారు. డాక్టర్ పి. శేషగిరిరావును మంచిర్యాల ఏరియా ఆసుపత్రి నుంచి కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్కు, డాక్టర్ మైకం మురళీమోహన్ను బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి నుంచి యె ల్లందు ఏరియా ఆసుపత్రికి, డాక్టర్ మురళీకృష్ణ జె.ను రామగుం డం-1 ఏరియా ఆసుపత్రి నుంచి కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్కు ,డాక్టర్ కస్తూరి ఉదయ్కుమార్ను రామగుండం-1 ఏరియా ఆసుప త్రి నుంచి బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రికి, డాక్టర్ వి. శోభారాణిని భూపాలపల్లి ఏరియా ఆసుపత్రి నుంచి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి పంపించారు. డాక్టర్ జె. చంద్రశేఖర్ను రామగుండం-2 సెక్టార్-3 డిస్పెన్సరీ నుంచి శ్రీరాం పూర్ ఆర్కే-8 డిస్పెన్సరీకి, డాక్టర్ జె. అజయ్కుమార్ను రామగుం డం-2 సెక్టార్-3 డిస్పెన్సరీకి, రామగుండం-1 ఏరియా ఆసుపత్రి నుంచి శ్రీరాంపూర్ ఆర్కే-8 డిస్పెన్సరీకి డాక్టర్ ఎం.వి. చారి బదిలీపై గతంలో జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసినట్లు యాజమాన్యం ప్రకటించింది.

**ఈ అండ్ ఎం విభాగంలో 68 మంది అధికారులకు స్థానచలనం.....**

సింగరేణి ఈఅండ్ఎం విభాగంలో డీజీఎం, డైఎస్ఈ, ఈఈ, ఏఈ, జేఈ స్థాయిలకు చెందిన మొత్తం 68 మంది అధికారులకు బదిలీలు, పోస్టింగ్లు కల్పించారు. వివిధ ఏరియాల్లో సాంకేతిక సిబ్బంది సమతుల్యత, పరిపాలనా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేపట్టడం జరిగింది .ఆర్జీఓసీ-3లో పనిచేస్తున్న గోవర్ధన వెంకట రాజాజీని ఆర్జీ-1 ఏరియాకు, యెల్లందు ఏరియా ఇంజనీర్ లక్ష్మణ మూర్తి ఐవీఎస్బీని ఎస్పీఎల్ ఏరియాకు, కొత్తగూడెం ఏరియా స్టోర్స్లో ఉన్న కోడవటి సోమశేఖరరావును జేవీఆర్ సీహెచ్పీ ఎస్పీఎల్కు, జేవీఆర్ సీహెచ్పీలో పనిచేస్తున్న ఎస్.జె. శ్రీనివాసరాజును భూపాలపల్లి ఏరియా ఇంజనీర్గా బదిలీ చేశారు.అలాగే ఆర్జీఓసీ-1లో ఉన్న ఆత్మూరి ఉదయభాస్కర్ను హైదరాబాద్ పీపీడీ (పర్చేజ్) విభాగానికి, సెంట్రల్ స్టోర్స్ కార్పొరేట్ లో ఉన్న వి. మధన్ నాయక్ను కొత్తగూడెం ఏరియా ఇంజనీర్గా, కేహెచ్ఏఓసీలో పనిచేస్తున్న బి. వీరన్నను మందమర్రి ఏరియా స్టోర్స్కు బదిలీ చేశారు. వడ్లూరి అరవింద్ కుమార్ను ఆర్జీ-2 ఏరియా వర్క్షాప్కు, కరుపాకల రాజేందర్ను ఎస్ఆర్పీ ఓసీ-2కు, బొర్రాజు శ్రీనివాస్ను కార్పొరేట్ ఆటో వర్క్షాప్కు, పరాకాల నాగేశ్వ రరావును జీఎం (ఈఅండ్ఎం) స్టోర్స్ కార్పొరేట్ కార్యాలయానికి, గుట్టికొండ రామకృష్ణను ఆర్జీఓసీ-1కు, ఇనుముల కొమరయ్యను యూజీఎంఎం స్టోర్స్ ఆర్జీ-2కు, అమ్గోత్ వీరనాయక్ను జీఎం (ఈఅండ్ఎం) సోలార్ కార్పొరేట్ కార్యాలయానికి బదిలీ చేశారు. గట్టపల్లి దామోదర్ కుమార్ను సీఎస్పీ శ్రీరాంపూర్కు, శ్రీకాంత్ కన్నెపోగును ఏపీఏ పర్చేజ్ విభాగానికి, వెంకటేశ్వర్లు శ్రీరాంను ఆర్జీ-2 ఏరియా వర్క్షాప్కు, కన్నూరి శ్రీనివాసరావును పీకే ఓసీ మందమర్రికి బదిలీ చేశారు. ఈఈ స్థాయిలో మెండే శ్రీనివాస్ను గోదావరిఖని-1 సీఎస్పీకి, పెండెం విద్యాసాగర్ను ఎస్టీపీపీ జైపూర్కు, ఎస్లావత్ సతీష్కుమార్ను పర్చేజ్ కార్పొరేట్కు, గువ్వల జస్వంత్ను ఓసీ స్టోర్స్ బెల్లంపల్లికి, ఐట్ల ప్రశాంత్కుమార్ను రెబ్బెన వర్క్షాప్కు, బసవభక్తుల రాజేంద్రప్రసాద్ను ఎస్ఆర్పీ ఓసీ-2కు, అడెపు వెంకటేశంను 132 కేవీ సబ్స్టేషన్ ఆర్జీ-3కు, సత్తెనపల్లి శ్రీనును ఆర్సీహెచ్పీ కొత్తగూడెంకు బదిలీ చేశారు. ఏఈ, జేఈ స్థాయిల్లోనూ పలువురు అధికారులకు స్థానచలనం కల్పించారు. తేజావత్ సురేష్ను పీకే ఓసీ మందమర్రికి, మామిడాల శ్రీధర్ను భూపాలపల్లి ఏరియా స్టోర్స్కు, దేవరపల్లి రవికుమార్ను ఏడబ్ల్యూఎస్ కొత్తగూడెంకు, మాదాసు శ్రీనివాసును 132 కేవీ సబ్స్టేషన్ మందమర్రికి, పి. మల్లికార్జునరావును కేసీఎస్పీ మందమర్రికి, దేగ సురేందర్ను ఓసీ-1 సీహెచ్పీ ఆర్జీ-3కు, రవి కర్రెను ఎక్స్ప్లోరేషన్ విభాగానికి బదిలీ చేశారు. సింగరేణిలో ఇటీవల చేపడుతున్న పరిపాలనా పునర్వ్యవస్థీకరణ, మానవ వనరుల సమర్థ వినియోగం, సాంకేతిక అవసరాల దృష్ట్యా ఈ భారీ బదిలీలు చేపట్టినట్లు సంస్థ వర్గాలు వెల్లడించాయి. బదిలీల వల్ల అధికారుల వేతనాలు, గ్రేడ్లలో ఎలాంటి మార్పులు ఉండవని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అధికారులు వెంటనే కొత్త స్థానాల్లో చేరి సంబంధిత జనరల్ మేనేజర్లకు నివేదించాలని యాజమాన్యం ఆదేశించింది.